క్లుప్తంగా

పదో తరగతి విద్యార్థులకు అవగాహన తరగతులు


జ్యోతి ప్రజ్వలన చేసి అవగాహన తరగతులు ప్రారంభిస్తున్న అధికారులు

సూర్యాపేటటౌన్ : వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సూర్యాపేట జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రేరణ, అవగాహన తరగతులు నిర్వహించారు. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఎలాంటి ప్రిపరేషన్ ఉంటే బాగుంటుంది.. ఎలా చదవాలనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధిశాఖ అధికారి కె.లత, అధికారులు డి.మార్గమ్మ, ఇందిర, రుక్మిణి, ఎస్.రమణారెడ్డి, ఎ.వెంకన్న, జి.గురు రణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన కబడ్డీ పోటీలు


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం మూడోరోజూ కొనసాగాయి. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 15 వరకు కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ క్రీడలను తిలకించడానికి పెద్ద సంఖ్యలో యువకులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేష్, నిర్వాహకులు కోటిప్రసాద్, సంపత్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు


పాలేరు వాగులోకి ట్రాక్టర్లు వెళ్లకుండా గోతులు తవ్విస్తున్న రెవెన్యూ సిబ్బంది

మద్దిరాల : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ అమీన్‌సింగ్ హెచ్చరించారు. శుక్రవారం ముకుందాపురం శివారు పాలేరు వాగులోకి ట్రాక్టర్లు వెళ్లకుండా జేసీబీ సహాయంతో గోతులు తవ్వించారు. ముకుందాపురం, జి.కొత్తపల్లి, మామిండ్లమడవ, పిర్యానాయక్ తండాలకు సంబంధించిన పలువురు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని అందిన ఫిర్యాదు మేరకు గోతులను తవ్వించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఐ వహీద్, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన


మాట్లాడుతున్న ఎస్ఐ గోపికృష్ణ

పెన్‌పహాడ్ : సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నివారణ కోసం వాటిపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని ఎస్ఐ గోపికృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ, మత్తు మందుల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎస్ఓ మణెమ్మ, హెడ్‌కానిస్టేబుల్ మురళీధర్ రెడ్డి, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, నాగార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఓటు బ్యాంకుగానే బీసీలు'

సూర్యాపేట : రాజకీయ పార్టీలు బీసీలను ఎన్నికల్లో ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్‌లో శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా అగ్రకులాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయని తెలిపారు. ఈ నెల 27వ తేదీన జరిగే వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించి బీసీలంతా సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, కుంభం నాగరాజు, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య, కుంభం వెంకన్న, వట్యాల శేఖర్, బడుగుల నాగార్జున, జానకిరాములు, సుమన్, పంతులు, గుంటూరు విజయ్, పెద్ద బోయిన లింగయ్య పాల్గొన్నారు.

వీధుల్లో మురుగు.. ఇళ్లలో దోమలు

- పల్లెల్లో అస్తవ్యస్తంగా మారుతున్న పారిశుద్ధ్యం
- మురుగు కూపాలుగా జనావాస ప్రాంతాలు
- దోమలు విజృంభిస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు


ఆత్మకూరులోని ఓ విధిలో పారుతున్న మురుగు


మురుగు నీటిలో నిలిచిన దోమలు

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా ప్రజలు దోమల వ్యాప్తితో ఆందోళన చెందుతున్నారు. సాయంత్రం 6గంటలు దాటితే చాలు ఇంట్లో ఉన్నా.. వీధిలో ఉన్నా దోమలు కుడుతున్నాయి. దోమల కారణంగా సీజనల్ వ్యాధులే కాకుండా జ్వరం, వైరల్ ఫీవర్, డెంగీ, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

పారిశుద్ధ్య లోపమే..

మండలంలోని ఏ గ్రామపంచాయతీకి వెళ్లినా పారిశుద్ధ్య లోపం స్పష్టంగా కనిపిస్తోంది. మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నప్పటికీ వీధుల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ వీధుల చివరన చెత్తాచెదారం పేరుకుపోతోంది. మురుగు కాల్వల్లో సైతం తూతూమంత్రంగా పూడిక తీస్తున్నారు. ఇక కొన్ని గ్రామాల్లో మురుగు కాల్వలే లేకపోవడంతో ఇళ్లలో వాడిన నీరు సీసీరోడ్లపైనే పారుతోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో దోమలు విపరీతంగా వృద్ధి చెంది ప్రజలను నిద్రపోనివ్వడం లేదు.

నివారణ చర్యలు శూన్యం..

వర్షాకాలం సీజన్ ముగిసి నాలుగు నెలలు కావొస్తుంది. అయినా పల్లెల్లో పారిశుద్ధ్యం సరిగా లేదు. దీనికి తోడు గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా దోమల నివారణ చర్యలు తీసుకోవడం లేదు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాల్సి ఉన్నా ఏ గ్రామంలో ఒక్కసారి కూడా ఈ విధంగా చేసిన దాఖలాలు లేవు. మురుగు నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయించాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

దోమలు అధికంగా ఉన్నాయి



దోమల బెడద తీవ్రంగా ఉంది. చీకటి పడితే చాలు దోమల కారణంగా చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇంట్లో ఉన్నా, వీధిలో ఉన్నా దోమలు కుడుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకుని దోమల బారినుంచి ప్రజలను రక్షించాలి.

\- భూక్యా, భూక్యానాయక్‌తండా

నివారణ చర్యలు తీసుకోవాలి



గ్రామంలో దోమలు విపరీతంగా ఉన్నాయి. అధికారులు చర్యలు తీసుకుని వాటిని నివారించాలి. మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలి. కంపచెట్లు, చెత్తాచెదారం లేకుండా చేయాలి.

\- వెంకటనర్సు, ఆత్మకూర్ (ఎస్)

తాగునీటి సమస్య తలెత్తనివ్వొద్దు

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

భానుపురి : సూర్యాపేట మున్సిపాలిటీలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, మిషన్ భగీరథ (గ్రిడ్), ఇంట్రా , పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు, 48 వార్డుల నీటి సరఫరా లైన్ మెన్‌లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మిషన్ భగీరథ, మున్సిపల్ ఇంజనీర్లు సమన్వయంతో పనిచేస్తూ 20 రోజులలో సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ గిలకత్తుల సత్యనారాయణ, ఇంట్రా ఈఈ కరుణాకర్ రెడ్డి, గ్రిడ్ ఈఈ శ్రీనివాసరావు, మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈలు సత్యారావు, ఏఈలు తిరుమలయ్య, నరేందర్, రాజిరెడ్డి, ప్రసాద్, సమ్మి పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఉండాలి

భానుపురి : పంచాయతీ ఎన్నికలలో సిబ్బంది విధులు నిర్వహించేటప్పుడు ఏ ఒక్క అభ్యర్థికి మద్దతు తెలపకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులలో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీ ఎన్నికలలో ఆర్ఓలదే కీలక పాత్ర ఉంటుందని తెలిపారు. ప్రతి 3 లేదా 4 పంచాయతీలకు ఒక్క ఆర్ఓ ఉంటారని, అభ్యర్థుల నుంచి నామినేషన్ తీసుకునేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. నామినేషన్లు ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే స్వీకరించాలని తెలిపారు. కార్యక్రమంలో డీపీఓ నారాయణ రెడ్డి, ఎలక్షన్ ట్రైనర్స్ రమేష్, వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను వేధించడం సరికాదు


కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

సూర్యాపేట టౌన్: ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతిస్తామని ఎస్వీ డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థులను వేధించడం సరికాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌వర్మ అన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులను ఫీజులు చెల్లించాలని వేధించడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఎస్వీ డిగ్రీ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో పేద, బలహీన వర్గాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వీరంతా ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుతున్నారన్నారు. ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సిన ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ నేపథ్యంలో ఫీజులు చెల్లించాలని విద్యార్థులకు నోటీసులు పంపించడం దారుణమన్నారు. తక్షణమే విద్యార్థులను ఇంటర్నల్ పరీక్షలకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వినయ్, శ్రీరామ్, దీపక్, రేణుక, భారీ అశోక్, కీర్తి, దేవి ప్రియ, రాహుల్, సతీష్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకు నీళ్లు అందించాలి

తుంగతుర్తి : చివరి భూములకు నీళ్లు అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రైతులు నీటిని విడుదల చేయాలని ధర్నాలు, రాస్తా రోకోలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో జాప్యాన్ని ప్రదర్శిస్తోందని తెలిపారు. ఇప్పటికైనా రైతుల పంట పొలాలను కాపాడడానికి నీటిని విడుదల చేయకపోతే రైతులందరినీ సమీకరించి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, పోలోజు సైదులు, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, జాజుగాల ముత్తయ్య, జోగునూరి దేవరాజు, సైదులు, ఉపేందర్, వజ్జె సైదులు, వనం సోమయ్య, బానోతు టీక్యా, విమల, మధు తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్ : వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నూతనకల్ : గోదావరి జిలాలను 69డీబీఎం ద్వారా చివరి ఆయకట్టు వరకు అందించాలని కోరుతూ ఎస్ఈకి రైతులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో పొట్టదశకు చేరిన పంట పొలాలు నీరు లేకపోవడంతో ఎండిపోతున్నాయని తెలిపారు. 69డీబీఎం కాల్వకు 600క్యూసెక్కులు నీటిని పెంచి చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యల్లయ్య, మల్లయ్య, సంజీవ రెడ్డి, ఉప్పల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని వినతి


వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల పరిధిలోని ఏపూరు, రామన్నగూడెం వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, దీనిని వెంటనే అరికట్టాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఏపూరు రామన్నగూడెం వాగు నుంచి ఇసుకను రాత్రి వేళలో దొంగచాటుగా తరలిస్తూ, అక్రమ దందాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి, భవిష్యత్తులో తాగునీరు, సాగునీటికి తీవ్ర కొరత ఏర్పడుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా ఏ అధికారి పట్టించుకోవడంలేదని అన్నారు. తక్షణమే తహసీల్దార్, ఎస్ఐ వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య, డివిజన్ నాయకులు ఎస్‌కే గులాం హుస్సేన్, మాసిరెడ్డి నవీన్ రెడ్డి, సామ సత్తిరెడ్డి, సామ మల్లారెడ్డి, గోగుల వీరబాబు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీలను అమలు చేయాలి

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ కోరారు. ఆరు గ్యారంటీల అమలుపై పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి 16 నెలల కాలంలో ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. అన్ని గ్యారంటీలు అమలయ్యేలా ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ నాయకుడు పోలెబోయిన పెద లింగయ్య, గ్రామ కార్యదర్శి వడకాల బయ్యన్న, మల్లేష్, పోలెబోయిన మధుకర్ పాల్గొన్నారు.

బొడ్రాయి పునః ప్రతిష్ఠాపనకు ఆహ్వానం


సూర్యాపేటలో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

నాగారం : నాగారం మండల పరిధిలోని శాంతినగర్‌లో మార్చి 23, 24 తేదీలలో నిర్వహించే బొడ్రాయి పునః ప్రతిష్ఠ మహోత్సవం, ముత్యాలమ్మ పండుగకు హాజరుకావాలని కోరుతూ సూర్యాపేటలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చారి, మాజీ సర్పంచ్ ఎస్‌కె.నాగుల్‌మీరా, చిప్పలపల్లి చిరంజీవి, సయ్యద్, వెంకన్న, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని రామోజీతండాకు చెందిన గుగులోత్ సూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, కసగాని బ్రహ్మం గౌడ్, బత్తుల ప్రసాద్, తంగెళ్ల మధుసూదన్ రెడ్డి, గునగంటి భిక్షం, బోళ్ల వెంకటరెడ్డి, బషీర్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

24నుంచి మహాశివరాత్రి వేడుకలు


ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని శ్రీసంతోషిమాత ఆలయంలో ఈ నెల 24 నుంచి 27 వరకు నాలుగు రోజులపాటు మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు సంతోషిమాత దేవాలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తెలిపారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని శ్రీసంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకల ప్రచార కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 30 ఏళ్లుగా మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24 నుంచి నిర్వహించే వేడుకల్లో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారుల ఆశీస్సులు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, తాళ్లపల్లి రామయ్య, బెలిదే అశోక్, బ్రాహ్మండ్లపల్లి మనోహర్ గుప్త, యామా వెంకటేశ్వర్లు, దేవరశెట్టి సోమయ్య, పూస నాగయ్య, భక్తులు బొమ్మిడి పద్మ, బచ్చు నీరజ, చాపల శైలజ, నిమ్మల రేణుక, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రమేష్

మద్దిరాల : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన వంగూరి రమేష్ శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియామకానికి సహకరించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావుకి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్యకు, జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డికి, చల్లా శ్రీలతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా పలువురు బీజేపీ నాయకులు వంగూరి రమేషను అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

యోగానంద లక్ష్మీనర్సింహుడికి శేషవాహన సేవ


అర్వపల్లిలో శేష వాహనంపై స్వామి, అమ్మవార్లను ఊరేగిస్తున్న అర్చకులు, భక్తులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అర్ధరాత్రి శేషవాహన సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాముపై నర్సింహస్వామి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవిలు కొలువుదీరారు. శేషవాహన సేవ ఉత్సవం సందర్భంగా తొలుత ఆలయంలో పూజలు జరిపి మాడ వీధులలో ప్రదక్షిణలు చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లను పాముపై పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కె. అవిలయ్య, ఈఓ వై. శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, ధర్మకర్తలు అనిల్, కృష్ణమూర్తి, కుమార్, నాయకులు బైరబోయిన మహరాజు, రామలింగయ్య, భక్తులు పాల్గొన్నారు.

పారువేట ఉత్సవానికి ఏర్పాట్లు

అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన గట్టమైన పారువేట కార్యక్రమాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాలయ చైర్మన్ ఇందుర్తి వెంకట్ రెడ్డి తెలిపారు. పారువేట ఉత్సవ ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. ఈ ఉత్సవం సందర్భంగా కేరళ బ్యాండ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా ఉండనుందని తెలిపారు. అలాగే 100 మంది డప్పు కళాకారులచే డప్పు ప్రదర్శన ఉంటుందన్నారు. మహిళల కోలాట బృందాలతో కోలాట ప్రదర్శన, ఆర్కెస్ట్రా, వరంగల్‌కు చెందిన ఒగ్గు డోలు కళాకారులచే ఒగ్గు డోలుల ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, రాష్ట్ర పర్యాటకశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి హాజరుకానున్నారని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

గురుకులాల్లో ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

తుంగతుర్తి : గురుకుల పాఠశాలల్లో ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల కేంద్రంలోని ఆర్వీఆర్పీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 23వ తేదీన నిర్వహించే 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ పరీక్షలకు 515 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో హాజరు కావాలని సూచించారు. అలాగే తెలంగాణ బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు 169 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

23న గురుకుల ప్రవేశ పరీక్ష

అర్వపల్లి : సూర్యాపేట మండలం బాలెంలలో కొనసాగుతున్న జాజిరెడ్డిగూడెం ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయంలో ఈ నెల 23న ప్రవేశ పరీక్ష జరగనుందని ప్రిన్సిపాల్ ఎం. అరుణ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. 2025–26 విద్యా సంవత్సరానికిగాను విద్యాలయంలో 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశానికై కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడి కేంద్రంలో 441 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందని చెప్పారు. విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఈ పరీక్ష ఓఎంఆర్ పద్ధతిలో ఉంటుందన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు జాజిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లకుండా బాలెంలలో కొనసాగుతున్న అరవిందాక్ష ఇంజనీరింగ్ కళాశాల భవనం వద్దకు రావాలని సూచించారు. ఇతర వివరాలకు 7995010661 సెల్ నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకోవాలి

పెన్‌పహాడ్ : తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 23న ఉదయం 11గంటల నుంచి 1గంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి శుక్రవారం తెలిపారు. దోసపహాడ్‌లో నిర్వహిస్తున్న సింగారెడ్డిపాలెం మహాత్మాజ్యోతి రావు పూలే పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉదయం 9గంటల వరకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

సంక్షిప్త సమాచారం

ఉత్సవాలను జయప్రదం చేయాలి

నాగారం : పసునూర్‌లోని భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి ఆలయంలో ఈ నెల 26న మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను జయప్రదం చేయాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల పాల్గొన్నారు.

పాకశాల నిర్మాణానికి భూమి పూజ

నాగారం : ఫణిగిరి గ్రామంలోని సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో పాకశాల నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేవాలయ పాకశాల పునః నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్, అర్చకులు కూరేశం సంతోష్‌కుమార్, ఆలయ ధర్మకర్తలు కల్లెట్లపల్లి సోమయ్య, దాసరి నాగమణి, ఆకుల శంకరయ్య, వేముల యాదగిరి, మామిడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య రానివ్వొద్దు

పెన్‌పహాడ్: రానున్న వేసవి దృష్ట్యా వ్యవసాయానికి సాగునీరు, ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్ లాలు కోరారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఇరిగేషన్, వ్యవసాయ, పంచాయతీ కార్యదర్శులు, పోలీసు సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎస్ఐ గోపికృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఏపీఓ రవి, పశువైద్యాధికారి అనంతుల వెంకన్నగౌడ్, ఏపీఎం అజయ్‌నాయక్ పాల్గొన్నారు.

రైతులందరికీ రైతు భరోసా అందించాలి

అర్వపల్లి : రైతులందరికీ రైతు భరోసా అందించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఏఓ గణేష్‌లకు వినతిపత్రం అందజేశారు. అలాగే పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ అమలు చేయాలని కోరారు. రైతులకు సన్న ధాన్యం బోనస్ డబ్బులు విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మచ్చ నర్సయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నాగారం : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కన్నెబోయిన వెంకటభిక్షం అన్నారు. నాగారం గ్రామానికి చెందిన తంగెళ్లపల్లి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో అతడికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 54,000చెక్కును శుక్రవారం మండల కేంద్రంలో పంపిణీ చేశారు. అలాగే గ్రామానికి చెందిన బందారపు అంజయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడటంతో అతడికి మంజూరైన రూ. 16,000 చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, అనంతుల వెంకటయ్య, గద్దల సైదులు, పాల్వాయి పరశురాములు, కన్నెబోయిన భిక్షం పాల్గొన్నారు.

మానవాళికి దిక్సూచి.. ఎర్రజెండా

భానుపురి : ప్రపంచ మానవాళికి ఎర్రజెండా దిక్సూచిగా నిలిచిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ములకలపల్లి రాములు అన్నారు. శుక్రవారం రెడ్ బుక్ డే సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీపీఎం మహాసభ రాజకీయ తీర్మానం, ముసాయిదా, సమీక్షా నివేదికపై చర్చావేదిక నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సభ్యుడు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జిల్లేపల్లి నరసింహారావు, మేకపోయిన శేఖర్, ధనియాకుల శ్రీకాంత్, వల్లపుదాసు సాయికుమార్, నాగమణి, కృష్ణారెడ్డి, నర్సయ్య, సైదమ్మ పాల్గొన్నారు.

విముక్తికి ప్రణాళిక అవసరం

పీడన వ్యవస్థ విముక్తికి కమ్యూనిస్టు ప్రణాళిక అవసరమని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. శుక్రవారం రెడ్ బుక్ డే సందర్భంగా స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి పుస్తకాన్ని చదివారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, సహాయ కార్యదర్శి మధు, పీవైఎల్ రాష్ట్ర నాయకుడు బండి రవి, జిల్లా నాయకులు వీరబోయిన లింగయ్య, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి


మాట్లాడుతున్న మండల విద్యాధికారి శాంతయ్య

తిరుమలగిరి : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య కోరారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో శుక్రవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాతృభాషా దినోత్సవం

నూతనకల్ : తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలని హెచ్ఎం శివయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన సంప్రదాయ నృత్యం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరికృష్ణ, ఉమారాణి, షామీమ్ సుల్తానా, ప్రశాంతి, విజయలక్ష్మి, సుధీర్ కుమార్, సైదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.